సాక్షి ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 16 । ఏప్రిల్ । 2023



జిల్లా ప్రధాన న్యాయమూర్తితో కలెక్టర్

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక ను కృష్ణా జిల్లా నూతన కలెక్టర్ పి.రాజాబాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



నిత్యాన్నదానానికి విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ నిత్యాన్నదాన పథకానికి నెల్లూరు సరస్వతినగర్‌కు చెందిన వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు రూ. 1,00,116 విరాళాన్ని అందచేశారు.



వేదాద్రిలో 'హ్యూమన్‌రైట్స్' చైర్మన్

వేదాద్రి(జగ్గయ్యపేట): గ్రామంలోని యోగానంద లక్ష్మీ నరసింహస్వామిని ఏపీ హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ సీతారామమూర్తి శనివారం రాత్రి దర్శించుకున్నారు.



	ఇఫ్తార్ (ఆది)	సహరి (సోమ)
విజయవాడ	6.23	4.36
మచిలీపట్నం	6.27	4.30
జగ్గయ్యపేట	6.31	4.30

న్యూస్‌రీల్

మసీదులు సందర్శించిన డెప్యూటీ సీఎం



పెనమలూరు: యనమలకుదురులో శుక్రవారం రాత్రి రాష్ట్ర డెప్యూటీ సీఎం అంజాద్ బాషా పర్యటించారు. ఈ నెల 17న విజయవాడలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వనున్నారు. దీనిలో భాగంగా డెప్యూటీ సీఎం అంజాద్‌బాషా యనమలకుదురులోని మసీదులను సందర్శించారు. విజయవాడలో జరగనున్న ఇఫ్తార్ విందుకు హాజరు కావాలని ఆయన కోరారు. యనమలకుదురు ముస్లిం మైనార్టీ అసోసియేషన్.. మండల పరిధిలోని అన్ని మసీదులకు చెందిన ముస్లింలు ఇఫ్తార్ విందుకు హాజరుకావాలని తెలిపింది.

హాకీ జిల్లా జట్టు ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: హాకీ రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి కె.రాజశేఖర్ తెలిపారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని ఎంబీపీ స్టేడియంలో శనివారం జరిగిన పోటీల్లో అత్యుత్తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన దేవివరప్రసాద్, మహ్మద్‌బాజీ, పాల్‌రత్నం, రాజీవ్‌రత్నం, సాయి, సురేంద్ర, వేణుగోపాల్, సందీప్, నాగఉపేంద్ర, శివప్రమోద్, ఈశ్వరరావు, శ్రీనివాసరావు, శ్రీను, రాజు, శివ, రాఘవేంద్రరావు, మల్లేశ్వరరావు, సాయికోటేశ్వరరావు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందని తెలిపారు.

దుర్గమ్మ సేవలో న్యాయమూర్తులు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను ఏపీ, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు శనివారం దర్శించుకున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్. రఘునందన్‌రావు దంపతులు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. న్యాయమూర్తులకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్న అనంతరం అధికారులు అమ్మవారి ప్రసాదాలు, పట్టువస్త్రాలను అందజేశారు.

రేపు క్రికెట్ జిల్లా జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: ఉమ్మడి కృష్ణా జిల్లా అండర్-23 పురుషుల క్రికెట్ జట్టును ఈ నెల 17వ తేదీ సోమవారం ఎంపిక చేస్తున్నట్లు 'కృష్ణా' క్రికెట్ అసోసియేషన్ అడహాక్ కమిటీ కన్వీనర్ ఎం.రవిశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఆ రోజు ఉదయం ఆరు గంటలకు జట్ల ఎంపిక ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 2000 సెప్టెంబర్ ఒకటో తేదీ తర్వాత పుట్టిన వారు పోటీలకు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డ్, వైట్ డ్రస్, క్రికెట్ కిట్‌తో సంప్రదించాలని సూచించారు.

కూచిపూడి వనంలో జాబిల్లి

- 1700 ప్రదర్శనలతో దేశమంతా ప్రశంసలు
- గిన్నిస్ బుక్‌లో స్థానం
- వందల వేదికలపై సత్కారాలు
- నాట్య గురువుగా రాణిస్తూ శిక్షణాలయాల ఏర్పాటు



ఆంధ్రుల సాంస్కృతిక వైభవానికి చిహ్నం కూచిపూడి నాట్యం. దీనిలో అభినయానికి, భావ ప్రకటనకు ప్రాధాన్యమిస్తారు. అటువంటి కూచిపూడి నృత్యమే శ్వాసగా.. నాలుగేళ్ల ప్రాయం నుంచే నాట్య కళకు అంకితమై ఘనాపాటిగా పేరొందారు పి.వనజాచంద్రశేఖర్. ఆమె గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానంతోపాటు వందల వేదికపై సత్కారాలు పొంది ప్రశంసలు అందుకున్నారు. కూచిపూడి శిక్షణాలయాలు ఏర్పాటుచేసి నాట్యగురువుగా అనేక మంది విద్యార్థులకు నృత్యంపై ఆసక్తి పెంచుతున్నారు.

గన్నవరం రూరల్: ఏలూరులో జన్మించిన వనజ కూచిపూడి నాట్య ప్రదర్శనలతో దేశమంతా ప్రశంసలు పొందుతున్నారు. నాలుగేళ్ల వయసులోనే ప్రాయానికి మించి కూచిపూడి నాట్యంపై మక్కువ చూపారు. ఆమెకు నాలుగేళ్ల వయసులో వారి ఇంటికి సమీపంలో ఉండే నాట్యగురువు నాగమణి బుద్ధదేవ్ ప్రభావం ఆమెపై పడటంతో కూచిపూడి నృత్యంపై ఆసక్తి పెంచుకున్నారు. ఆ మార్గదర్శకంలో 1990లోనే స్వాగత గీతంతో అరంగేట్రం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ 1700కు పైగా ప్రదర్శనలు ఇచ్చి అనేక సత్కారాలు పొందారు.

విద్యార్థులకు శిక్షణాలయాలు

2016లో వివాహం చేసుకున్న వనజ చంద్రశేఖర్ గన్నవరం నియోజకవర్గం పెద అవుటపల్లిలో అత్తవారింట స్థిరపడ్డారు. ఆ తర్వాత కూడా ఆమె కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇచ్చారు. కూచిపూడి నృత్యాన్ని జనజీవనంలో మరింత ప్రాచుర్యం పొందడానికి నాట్య శిక్షణాలయాలు ఏర్పాటు చేశారు. గన్నవరం, పెద అవుటపల్లి, ఆత్కూరు గ్రామాల్లో 70మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. అత్తవారింటి ప్రోత్సాహంతో కళను ఔత్సాహికులందరికీ నేర్పాలని ఆకాంక్షతో పలు పాఠశాలల్లో కూడా కూచిపూడి నృత్యాన్ని నేర్పుతున్నారు.

2012లో గిన్నిస్ బుక్‌లో స్థానం

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో 2012లో ప్రదర్శించిన మహా బృంద నాట్యంతో ఆమెకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది.



రాజమండ్రిలో నాట్య కిరీటిగా సత్కారం పొందుతున్న వనజా చంద్రశేఖర్

గురువు నాగమణి బుద్ధదేవ్ ఆధ్వర్యంలో దేశంలోని మహా నగరాల్లో, ప్రఖ్యాత ఆలయాల్లో, విదేశీయులు, సీఎంలు, ఐఏఎస్, ఐపీఎస్, మంత్రులు పాల్గొన్న వేదికలపై కూచిపూడి నృత్యం ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు.

దేశంలోని వివిధ నగరాల్లో ప్రదర్శనలు

రాంచి, జంషెడ్‌పూర్, ఆగ్రా, ఢిల్లీ, ముంబయి, కర్ణాటక మంజునాథ టెంపుల్, తమిళనాడు, కేరళ, రాజస్తాన్‌లో ప్రదర్శనలు ఇచ్చారు. శ్రీకృష్ణ లీలలు, దశావతార ఘట్టాలు, గోదాదేవి కల్యాణంలో గోదాదేవిగా, అర్ధనారీశ్వరునిగా, మన్మథుడిగా, నారదుడు, నరసింహుడు, ప్రహ్లాదుడు వేషధారణలు వేసి పండిత పామరులతో ఔరా అనిపించుకున్నారు. మహిషాసుర మర్దనిగా, మోహినీగా ఆమె హావభావాలు ప్రేక్షకులకు కనులపండువగా నిలిచాయి. శ్రీ వేంకటేశ్వరస్వామిగా ప్రదర్శించిన కళాఖండాలు ప్రశంసలు పొందాయి.

కూచిపూడి నాట్యానికి పూర్వ వైభవం



కూచిపూడి నృత్యానికి పూర్వ వైభవం రావాలి. ప్రభుత్వం కూచిపూడి నృత్యానికి ఆదరణ కల్పించటం ఆనందదాయకం. పాఠశాలల్లో ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకోవాలి. తగిన ఆదరణ కల్పించాలి. ప్రభుత్వం తమవంతు సహకారం అందిస్తే నాట్య గురువులకు గౌరవంతో పాటు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను రక్షించినవారవుతారు.

–వనజ చంద్రశేఖర్, నాట్య గురువు

నాట్య కళాపరిషత్‌ల జేజేలు

ఆమె చేసిన ప్రదర్శనలకు మెచ్చిన కళాపరిషత్‌లు జేజేలు పలికాయి. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే సాంగ్ అండ్ డ్రామా డివిజన్‌లో గురువు నాగమణి బుద్ధదేవ్ ప్రతినెలా 15 ప్రదర్శనలను ఏర్పాటు చేసే వారని తెలిపారు. ముంబాయి అభినయ డ్యాన్స్ ఇనిస్టిట్యూట్, విజయవాడ ధర్మ పరిషత్, అఖిల భారత కూచిపూడి నాట్య మండలి, సిలికాన్ ఆంధ్రా ఇంటర్నేషనల్ కూచిపూడి డ్యాన్స్ కన్వెన్షన్, ప్రపంచ తెలుగు మహా సభలు–ఏలూరు, కుంభమేళా ప్రదర్శనలు ఆమె కీర్తి కిరీటంలో మచ్చుతునకలు. బ్రహ్మాంజలి నృత్యంలో పెట్టింది పేరు. బాలరత్న, కళారత్న, నాట్య కిరీటి బిరుదులతో ఆమె ప్రశంసలు సాధించారు.

'పది' పరీక్షలు ప్రశాంతం



విజయవాడలోని పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

- 17, 18 తేదీల్లో ఆప్షనల్ సబ్జెక్టులకు పరీక్షలు
- 19 నుంచి జవాబుపత్రాల మూల్యాంకనం

పెడన: రెండు వారాలుగా జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. సాధారణ పరీక్షలు ముగిసినా ఆప్షనల్ సబ్జెక్టులు తీసుకున్న వారికి 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. పక్క రాష్ట్రం తెలంగాణలో 'పది' పరీక్షల పేపర్ల లీకుల ఘటనలు జరిగినా.. మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. ఈ నెల 3వ తేదీ ప్రారంభమైన పబ్లిక్ పరీక్షలు 15వ తేదీతో ముగిశాయి. మొదటి రోజు పరీక్ష తర్వాత ఉన్నతాధికారులు పరీక్ష కేంద్రాల వద్ద సెల్‌ఫోన్లు వినియోగించకూడదని నిషేధాజ్ఞలు ఇచ్చారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఆఖరి రోజు శనివారం జిల్లాలోని 143 పరీక్ష కేంద్రాల్లో 20,281 మందికి 20,015 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. 266 మంది గైర్హాజరయ్యారు. డీఈఓ తాహెరాసుల్తానాతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు కేంద్రాలను పరిశీలించారు.

19 నుంచి మూల్యాంకనం

ఈ నెల 19వ తేదీ నుంచి 'పది' జవాబు పత్రాలను మూల్యాంకనం చేయనున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాగా ఉన్నప్పుడు మచిలీపట్నంలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఉన్నత పాఠశాలలో మూల్యాంకనం చేసేవారు. 11 ప్రశ్నాపత్రాలున్నప్పుడు సుమారు 6 నుంచి ఏడు లక్షలకుపైగా జవాబుపత్రాలు వచ్చేవి. గతేడాది ఏడు ప్రశ్నాపత్రాలు చేయడంతో 3.75లక్షలు వరకు వచ్చాయి. తాజాగా ఆరు పేపర్లు మాత్రమే ఇవ్వడతో జవాబు పత్రాలు 2లక్షలు లోపే ఉండవచ్చని విద్యాశాఖాధికారులు అంచనాలు వేస్తున్నారు.

మూల్యాంకనానికి పటిష్ట చర్యలు



పది పరీక్షల్లో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పోలీసులు, వైద్య సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది సహకరించారు. వీరందరికీ ధన్యవాదాలు. ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు జవాబు పత్రాలు మూల్యాంకనం ఉంటుంది. దీనికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బందికి ఉత్తర్వుల జారీకి చర్యలు తీసుకున్నాం. మే నెలలోపు విడుదలవుతాయని అనుకుంటున్నా.

–తాహెరాసుల్తానా, డీఈవో, మచిలీపట్నం

26వ తేదీకి పూర్తి

ఈ నెల 19న మూల్యాంకనాన్ని ప్రారంభించి 26వ తేదీకి పూర్తి చేయడానికి విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. ఈ ఏడాది మూల్యాంకనాన్ని ప్రభుత్వ లేడియాంప్తిల్ ఉన్నత పాఠశాలలో చేయనున్నారు. మే 2 లేదా 3వ వారంలో ఫలితాలు ప్రకటించవచ్చు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

17, 18 తేదీల్లో మరో రెండు పరీక్షలు

పదో పరీక్షలకు సంబంధించి సాధారణ పరీక్షలు పూర్తయ్యాయి. సంస్కృతం వంటి ఆప్షనల్ సబ్జెక్ట్‌ను ఎంచుకున్న విద్యార్థులకు 17న, ఒకేషనల్ విద్యార్థులకు 18వ తేదీన పరీక్షలు జరగనున్నాయి. 17న 119 కేంద్రాల్లో, 18వ తేదీన తొమ్మిది కేంద్రాలలో పరీక్షలు జరగనున్నాయి.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



మిల్లెట్స్ ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఆరోగ్య పరిరక్షణలో చిరుధాన్యాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పేర్కొన్నారు. చిరుధాన్యాల వినియోగంపై గొల్లపూడిలోని టీటీడీసీ భవనంలో శనివారం నిర్వహించిన మిల్లెట్స్ మహోత్సవ్–2023 ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం స్వయం సహాయక బృందాల మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జంక్ ఫుడ్స్, రెడీ టు ఈట్ వంటి పదార్థాలు తీసుకోవడంతో అనారోగ్యం పాలవుతున్నారన్నారు. రక్తహీనత, థైరాయిడ్, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను అరికట్టేందుకు చిరుధాన్యాలు దోహదపడతాయన్నారు. పూర్వీకులు రాగి జావ, రాగి సంగటి, రాగి ముద్ద, జొన్న అన్నం ఉపయోగించడంతో ఆరోగ్యకర జీవితాన్ని గడిపారని గుర్తుచేశారు. చిరుధాన్యాల ప్రయోజనాలను గుర్తించిన ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సైనిక సంక్షేమ నిధి కోసం స్వయం సహాయక బృందాల మహిళలు సేకరించిన రూ.4.17 లక్షల చెక్కును జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి డాక్టర్ వీణకు అందజేశారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాస్, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, వ్యవసాయ శాఖ జేడీ నాగమణమ్మ, జడ్పీఎస్‌ఎఫ్ జిల్లా పీడీ విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి బాలాజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను అగ్రగామిగా నిలపడానికి కృషి

నూతన జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్



జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సంపత్‌కుమార్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తానని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ అన్నారు. జేసీగా డాక్టర్ పి. సంపత్‌కుమార్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలైన గృహ నిర్మాణం, భూముల రీసర్వే, పౌర సరఫరాలు, రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించడానికి కృషి చేస్తానన్నారు. పాలనలో కలెక్టర్ సూచనలు, అధికారుల సలహాలు తీసుకుంటానన్నారు.

మండల స్థాయిలో తహసీల్దార్లు, ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జేసీ కోరారు. అనంతరం జేసీ సంపత్ కుమార్.. కలెక్టర్ ఢిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన సంపత్‌కుమార్‌ను సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్వో కె.మోహన్ కుమార్, డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాస్, డీపీఓ జె.సునీత, జిల్లా సర్వే అధికారి కె.సూర్యారావు, డీఎస్‌ఓ పి.కోమలిపద్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఇంతియాజ్ పాషా, తహసీల్దార్లు సీహెచ్ దుర్గాప్రసాద్, ఎం.మాధురి, వెంకట్రామయ్య, పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

డ్రెయిన్ల ప్రక్షాళన



సర్కిల్–1 పరిధిలో అవుట్‌ఫాల్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

- సైడ్ కాల్వలపై వీఎంసీ వేసవి ప్రణాళిక
- మూడు సర్కిళ్ల పరిధిలో 39 పనులకు అంచనాలు
- రూ.2.45 కోట్లతో సిల్ట్ తొలగింపు, తరలింపు
- నిరంతర పర్యవేక్షణ
- మేజర్ అవుట్‌ఫాల్ డ్రెయిన్లపై ప్రధాన దృష్టి

పటమట(విజయవాడతూర్పు): నగరంలో డ్రెయిన్ల సమస్యలు పరిష్కరించడానికి నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. డ్రెయిన్ల తో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రతివారం స్పందనలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. యుద్ధప్రాతిపదికన డ్రెయిన్లలో సిల్టు తొలగింపు, వ్యర్థాల నిరోధానికి వీఎంసీ సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించింది. దీనిలో భాగంగా నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో ఉన్న 39 డ్రెయిన్లలో గ్యాంగ్‌వర్కర్లను ఏర్పాటు చేసి వాటిని తొలగించడం, తరలించడం చేయనున్నారు. డ్రెయిన్లలో పూడికతీత పనులకు రూ. 2.45 కోట్లను కార్పొరేషన్ సాధారణ బడ్జెట్ నుంచి నిధులు వెచ్చించనుంది. సర్కిల్–1 పరిధిలో 12 పనులకు రూ. 65.38 లక్షలు, సర్కిల్–2 పరిధిలో 10 పనులకు 1.01 కోట్లు, సర్కిల్–3 పరిధిలో 17 పనులకు 78.29 కోట్లు నిధులను వినియోగించనున్నారు. దీన్ని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు చేస్తున్నారు.

సర్కిల్–1 పరిధిలో..

- కంసాలిపేట నుంచి జీరో బల్బ్ ఏరియా వరకు, మహంకాళమ్మ గుడి రోడ్డు ప్రారంభం నుంచి జీరో బల్బ్ ఏరియా వరకు 2.77 కి.మి. దూరం ఉన్న డ్రెయిన్
- ఊర్మిళానగర్ మెయిన్‌రోడ్డు నుంచి బైపాస్ కల్వర్టు. బ్రాంబ్వే రోడ్డుకు రెండు వైపులా, ఆర్టీసీ వర్క్‌షాప్ వరకు ఉన్న 3.13 కి.మి వరకు
- సితార జంక్షన్ నుంచి లేబర్‌కాలనీ వరకు 5.95 కి.మి. డ్రెయినలో సిల్టు తొలగించనున్నారు.

ప్రధాన అడ్డంకులు తొలగించడానికి

డ్రెయిన్లలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థపదార్థాలు మురుగునీటి పారుదలకు ప్రధాన అడ్డంకిగా మారాయి. గృహ, వ్యాపారాల నుంచి ఘన వ్యర్థాలు కూడా డ్రెయిన్లలో పేరుకుపోయాయి. దీంతో వీఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో కలిసే సైడ్ కాల్వల పాయింట్ల వద్ద గడ్డర్లు అమర్చి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బంది వాటిని తొలగించే ఏర్పాట్లు చేశారు. ఇలా చేస్తే రెసిడెన్షియల్ ఏరియాల నుంచి వచ్చే వ్యర్థాలను గుర్తించి తొలగిస్తే.. ప్రధాన డ్రెయిన్లలో మురుగు పారుదలకు అవరోధాలు ఏర్పడవని అధికారులు తెలిపారు. ప్రధాన డ్రెయిన్లలో పేరుకుపోయిన వాటిని తొలగించడానికి కాల్వల్లో కన్వేయర్ బెల్ట్ ద్వారా వ్యర్థాలను వేరుచేయవచ్చని పేర్కొన్నారు. ఇందుకు వించిపేట, కొత్తపేట ఏరియాల్లో ఏర్పాటు చేసినవే ఉదాహరణలని అధికారులు తెలిపారు.

ప్రత్యేక దృష్టి సారించాం

నగరంలోని వివిధ ప్రాంతాల్లో సైడ్ డ్రైన్ల నుంచి అవుట్‌ఫాల్ డ్రైన్ల వరకు ప్రధాన సమస్యలుగా మారుతున్నాయి. చాలాచోట్ల ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగిస్తున్నా నీరు నిల్వ ఉంటోంది. గత కారణాలను గుర్తించి అవుట్‌ఫాల్ డ్రైన్లలో కలిసే సైడ్ కాల్వలు, అవుట్‌ఫాల్ డ్రైన్లలో గడ్డర్లు ఏర్పాటు చేసి వ్యర్థపదార్థాలు ప్రారంభ దశ నుంచి తొలగించే ప్రయత్నం చేస్తున్నాం.

– ఎం.ప్రభాకర్, సీఈ, వీఎంసీ

సర్కిల్–2 పరిధిలో ..

- తోటవారి వీధి, కృష్ణాహోటల్, ఆంధ్రప్రభ కాలనీ, జక్కంపూడి రోడ్డు, డాబా కొట్ల సెంటర్ వరకు ఉన్న 4.15 కి.మీ దూరం
- ఇన్నర్ రింగ్ రోడ్డు తూర్పు, పశ్చిమ వైపు ఉన్న డ్రెయిన్ 8 కి.మీ, సింగ్‌నగర్ ఆర్‌టీబీ నుంచి పైపుల రోడ్డు వరకు 3.20 కి.మీ డ్రెయిన్లలో సిల్టు తొలగిస్తున్నారు.
- ఎస్ఎస్‌సీ బోస్‌నగర్ మెయిన్‌రోడ్డు 2.50 కి.మి. దూరం

సర్కిల్–3 పరిధిలో

- పుల్లేటి కాల్వ 5.10 కి.మీ.
- రమేష్ ఆస్పత్రి నుంచి జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వెంబడి ఇరువైపులా 5.10 కి.మీ దూరం
- పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులో ఆర్ఆర్ దర్బార్ వరకు 2.40 కిమీ దూరం వరకు.. కాల్వల సమస్యలు తీరనున్నాయి.

రేపు విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు

విజయవాడ స్పోర్ట్స్: వన్‌టౌన్‌లోని విద్యాధరపురంలో 17వ తేదీన నిర్వహించే ఇఫ్తార్ విందు దృష్ట్యా ఆ రోజు పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు మళ్లిస్తున్నట్లు సీపీ టి.కె.రాణా తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో వాహన చోదకుల సౌకర్యార్థం ఆ రోజు సాయంత్రం నాలుగు నుంచి రాత్రి ఏడు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. జోజినగర్ జంక్షన్ నుంచి సితార సెంటర్ వరకు ఎటువంటి వాహనాలు అనుమతించమన్నారు. గొల్లపూడి వై జంక్షన్ నుంచి సితార, చిట్టినగర్ వైపునకు ఎట్ కిన్సన్ స్కూల్ రోడ్డు, కబేళా మార్గం గుండా వెళ్లాలన్నారు. చిట్టినగర్ నుంచి గొల్లపూడి, హెచ్.బి.కాలనీ, ఊర్మిళానగర్‌కు వచ్చే వాహనాలు సితార జంక్షన్, కుమ్మరిపాలెం మీదుగా వెళ్లాలన్నారు.

ఆర్టీసీ సిటీ బస్సులు..

వైఎస్సార్ కాలనీ, మిల్క్ ప్రాజెక్టు, కబేళా నుంచి కాళేశ్వరరావు మార్కెట్ వైపునకు రాకపోకలు బస్సులు కబేళా, ఊర్మిళా నగర్, జోజినగర్ చర్చి జంక్షన్, స్వాతి జంక్షన్, కనక దుర్గా ఫ్లైఓవర్ సర్వీసు రోడ్డు, కుమ్మరిపాలెం, ఘాట్ రోడ్డు, కెనాల్ రోడ్డు మార్గాన్ని అనుసరించాలన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
MACHILIPATNAM MUNICIPAL CORPORATION
'e' - PROCUREMENT NOTICE

Tender Notice No. : 1/MMC/Special Grant/15th FC/MGF/2023-24

Corrigendum For	Read as
1) Bid document Download starting Date : 10-04-2023 11:30 AM	1) Bid document Download starting Date : 10-04-2023 11:30 AM
2) Bid document Download End Date : 18-04-2023 10:30 AM	2) Bid document Download End Date : 25-04-2023 10:30 AM
3) Last Date & Time for Receipt of Bids : 18-04-2023 11:00 AM	3) Last Date & Time for Receipt of Bids : 25-04-2023 11:00 AM
4) Technical Bid opening Date : 18-04-2023 11:30 AM	4) Technical Bid opening Date : 25-04-2023 11:30 AM

Name and Address : **Municipal Commissioner, Machilipatnam Municipal Corporation, Pin Code : No. 521 001, Fax : 08672-222856**
Further details can be seen @ 'e' procurement market place www.eprocurement.gov.in

Sd/- (G. Chandraiah),
Municipal Commissioner,
Machilipatnam Municipal Corporation

వివాహిత దారుణ హత్య!



వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీం, పోలీసులు

వీరులపాడు(నందిగామ): అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన ఘటన వీరులపాడులో శనివారం రాత్రి జరిగింది. సేకరించిన సమాచారం మేరకు వీరులపాడు గ్రామానికి చెందిన బూరుగు సోవమ్మ (36) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తోంది. ఈమెకు 20 ఏళ్ల క్రితం నందిగామ మండలం కంచల గ్రామానికి చెందిన బూరుగు శ్రీనుతో వివాహమైంది. వీరికి కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. భర్తతో విభేదాల కారణంగా గడిచిన ఐదేళ్ల నుంచి తన పుట్టినిల్లు వీరులపాడులో తోబుట్టువుల వద్దకు వచ్చి.. వారి ఇంటికి సమీపంలోనే చిన్న గదిలో నివాసం ఉంటోంది. ఈ క్రమంలో శనివారం ఉదయం నుంచి సోవమ్మ తన గదిలో నుంచి బయటకు రాకపోవటంతో అనుమానం వచ్చిన స్థానికులు సాయంత్రం సమయంలో ఇంటి వద్దకు వచ్చి చూడగా రక్తపు మడుగులో నిర్జీవంగా పడి ఉండటాన్ని చూసి కేకలు వేశారు. సమాచారం అందుకున్న ఏసీపీ నాగేశ్వర్‌రెడ్డి, నందిగామ రూరల్ సీఐ నాగేంద్రకుమార్ అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. మృతురాలి శరీరంపై, తల భాగంలో గాయాలున్నాయని శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఘటన జరిగి ఉండవచ్చని చెప్పారు. క్లూస్‌టీం ఆధారాలు సేకరిస్తున్నారని కేసును అన్ని కోణాలలో దర్యాప్తు చేయటం జరుగుతుందని తెలిపారు. వారి వెంట ఎస్ఐ సోమేశ్వరరావు, పలువురు సిబ్బంది ఉన్నారు.

జిల్లా వైద్యాధికారి తనిఖీలు

పటమట(విజయవాడతూర్పు): ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ప్రతి బుధ, శనివారం జరిగే వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. సుహాసిని పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో విజయనగర్ కాలనీ, 12వ సచివాలయంలో రికార్డులు పరిశీలించారు. అలాగే పాత ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలోని పోషకాహార పునరావాస కేంద్రాన్ని డీఎంహెచ్ఓ ఎం.సుహాసిని, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అమృత ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి వంటశాల, ఆహార దినుసులు తదితర అంశాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ లక్ష్మి, పోషకాహార కౌన్సిలర్ సుష్మా, పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో శాశ్వత ప్రాతిపదికన సౌకర్యాలు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జగనన్న కాలనీలకు శాశ్వత విద్యుత్ సౌకర్యం కల్పించి లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీలలో విద్యుత్ సౌకర్యం, మౌలిక సదుపాయాల కల్పనపై శనివారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో హౌసింగ్, విద్యుత్ శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 289 జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించామన్నారు. ఇప్పటికే వివిధ కాలనీలలో 11 వేలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. లబ్ధిదారులను చైతన్యవంతులను చేసి వారికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో పాటు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామన్నారు. ఈ వేసవిలో సాధ్యమైనన్ని ఇళ్లను నిర్మించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న కాలనీలలో వీధి దీపాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు.

152 కాలనీల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

జగనన్న కాలనీలకు సంబంధించి ఇప్పటి వరకు 152 కాలనీలలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. వీటిలో 102 కాలనీలలో వీధి దీపాలు అమర్చారన్నారు. 1733 మంది లబ్ధిదారులకు వ్యక్తిగత విద్యుత్ మీటర్లను మంజూరు చేశామన్నారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే లబ్ధిదారులకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఎం. రజనీ కుమారి, ఈఈ రవికాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ డి. వెంకటరమణ, విద్యుత్ శాఖ ఎస్ఈ ఏ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు యూపీఎస్సీ పరీక్షలు

ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 16వ తేదీన నగరంలో జరిగే నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ, డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే కలెక్టర్ అధ్యక్షతన పలుమార్లు అధికారులు సమావేశమై చర్యలు చేపట్టారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్షలకు 1226 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఈ పరీక్షలకు గాను మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాకరపర్తి భావనారాయణ కళాశాలలో ఏ, బీ సెంటర్లు, శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల పరీక్ష కేంద్రాలుగా ఉన్నాయి. ఈ కేంద్రాల్లో ఆదివారం ఉదయం పది నుంచి 12.30 గంటల వరకూ మధ్యాహ్నం రెండు నుంచి 4.30 గంటల వరకూ పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షల నిర్వహణకు 104 మంది ఇన్విజిలేటర్లు ఐదుగురు లైజన్ ఆఫీసర్లు, ఎనిమిది మంది అసిస్టెంట్ సూపర్‌వైజర్లను నియమించారు. అలాగే కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలకు రెండు సెంటర్లను ఏర్పాటు చేశారు. బిషప్ అజరయ్య మహిళా జూనియర్ కళాశాల, పీబీ సిద్ధార్థ కళాశాలలు కేంద్రాలుగా ఉన్నాయి. వీటిలో ఆదివారం ఉదయం తొమ్మిది నుంచి 11 గంటల వరకూ, మధ్యాహ్నం 12 నుంచి రెండు గంటల వరకూ, సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల వరకూ మూడు షిఫ్టులుగా నిర్వహిస్తారు. ఈ పరీక్ష కేంద్రాలలో 70 మంది ఇన్విజిలేటర్లు ఇతర సిబ్బందిని నియమించారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి

గన్నవరం: ఓ వృద్ధుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని ముస్తాబాదలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం.. గ్రామంలోని పీఏసీఎస్ సమీపంలో నివసిస్తున్న పావులూరి సారధి బాబు(62) చెత్తను పారవేసేందుకు ఇంటి సమీపంలోని పాడుబడిన బావి వద్దకు వెళ్లాడు. చెత్తను పడవేసే క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడిపోయాడు. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని బావిలో నుంచి సారధిబాబును బయటకు తీశారు. అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

28 నుంచి షామియానా ఉత్పత్తుల ప్రదర్శన



పటమట(విజయవాడతూర్పు): కోవిడ్ సంక్షోభంతో మందగించిన షామియానా వ్యాపారాలను మెరుగుపరిచేందుకు ఈ నెల 28 నుంచి 30 తేదీ వరకు టెంట్, డెకరేషన్, హోటల్ కేటరింగ్ ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ది న్యూ ఫంక్షన్ మెటీరియల్ సప్లయర్స్ అండ్ డెకరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే బాషా తెలిపారు. శనివారం పటమట ఆషా ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రథమంగా ఈ వ్యాపార పారిశ్రామిక ప్రదర్శనను నిర్వస్తున్నామని, ఈ ప్రదర్శన లబ్బీపేట ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుందన్నారు. సమావేశంలో సంఘ కార్యదర్శి మల్లికార్జునరావు, నిర్వాహకులు వై.సయ్యద్‌జావేద్ అహ్మద్ పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ పాలిటెక్నిక్, APRJC, NTTF, ఆఫ్‌లైన్ & ఆన్‌లైన్ కోచింగ్ బై 32 సం॥ ఎక్స్‌పీరియన్స్ ఫ్యాకల్టీ : 100% షార్ట్‌కట్స్, డౌన్లోడ్ Prathibha logics app వంకా హరిబాబు ✆ 98855 80812

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

COACHING

■ KR's Academy (Estd. 1999). EAMCET, NEET & JEE Mains short term coaching by 25 yrs exp. faculties. Mogalrajpuram, VJA ✆ 81431 96636, 70933 57265

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

SPOKEN HINDI / ENGLISH

■ Learn Online / Offline Spoken Hindi / English & French within 30 days. 100% Guarantee for all ages. Free Demo. Cont ✆ 98495 42456

PARAMEDICAL

■ పారామెడికల్: ఇంటర్, MLT, MPHW (F), Diploma in Medical Lab Technician, Diploma in Medical Imagining, Diploma in Anesthesia, Diploma in Cardiology Tech, Diploma in Opthalmic Assistant. అడ్మిషన్లు జరుగుచున్నవి. డా॥ టి. రామకృష్ణ. ✆ 98482 42880.

REAL ESTATE

■ ఉయ్యూరులో మసీదు సెంటర్‌లో బందర్ రోడ్ నుండి 2వ బిట్టు 272 చ॥ గజములు ఉన్న బిల్డింగ్, ఖాళీ స్థలము కలిపి అమ్మబడును ✆ 93969 02324

■ ఎర్రచందనం సాగులో పెట్టుబడి బంగారు భవిష్యత్తుకు నాంది. 7.5లక్షలకే 25 సెంట్లు, 90 ఎర్రచందనం మొక్కలతో (బ్యాంకు లోన్ 50%) ఏ.పి.లో ✆ 96763 58196

FLAT FOR SALE

■ ప్రసాదంపాడు SER బస్టాప్ దగ్గరలో 2 BHK 1094 S.Ft (829 S.Ft ప్లింత్) N/F CRDA అప్రూవ్ లిఫ్ట్, కార్‌పార్కింగ్, కబోర్డ్‌లతో అమ్మకం. @ 33L. ✆ 94415 11116

■ New 2 BHK Flats for Sale. 1160 Sft, East Facing Flats, SBI Loan, Gowri Shankar Nagar, Ballemvari St., Ramavarappadu, Vijayawada. ✆ 96767 13916

■ మహానాడు రోడ్, గణేష్‌నగర్ కాలనీ, 1వరోడ్డులో ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK; అంబాపురం 5వ రోడ్డులో 2 BHK; మారుతీ నగర్, ప్రకాశరావు వీధిలో 4 BHK; పైపులరోడ్డులో గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ (102 చ॥గ॥) అమ్మకం ✆ 94403 20398, 93943 24991, 92945 61111

■ గన్నవరం : 3వ ఫ్లోర్ 3 BHK ఫ్లాట్ అమ్మబడును. (2000 S.ft) ✆ 76748 19123 (కిరణ్ బిల్డర్), 91218 51766

■ న్యూ 2 BHK & 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ ఆయుష్ హాస్పిటల్ దగ్గర, శ్రీ కనకదుర్గ నగర్ కాలనీ నందు కలవు. సంప్ర : PVR Constructions ✆ 97034 19192

■ విజయవాడ ఈడ్పుగల్లులోని లక్ష్మీ వినీత గేటెడ్ కమ్యూనిటీలో 273 చ॥గ॥లోని గ్రౌండ్ +ఫస్ట్ ఫ్లోర్ 2928 SFTలో గల ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సెల్ : 9987828999

■ విజయవాడ లబ్బీపేట పైడయ్య వీధిలోని హర్షిత ఇనిస్టిట్యూట్ ఎదురుగా రాధాకృష్ణ అపార్ట్‌మెంట్‌లో S2 నందు 2BHK ఫ్లాట్ అమ్మబడును. ✆ : 98481 22006, 83746 22006

■ East facing Premium 2BHK Flat in Lotus Landmark, Ayodhya Nagar, Vijayawada for sale. Only Genuine Buyers ✆ 9490690949. Brokers Excuse.

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనక, పిర్ సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (1430 చ.అ) లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413

■ పోరంకిలో రూ. 62 లక్షలకే 3 BHK, 1700 Sft. 2 బాల్కానీలు, (15x15) బెడ్‌రూమ్స్ 7 అ॥ కారిడార్ ఫుల్లీ ఫర్నిష్డ్ అన్ని వసతులతో అమ్మబడును. ✆ 98859 82888

■ మురళీనగర్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా వున్న ఇండిపెండెంట్ హౌసెస్ మరియు గ్రూప్ హౌస్ న్యూ 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు ✆ 70750 17255

■ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి. CRDA అప్రూవ్డ్ అయ్యప్ప నగర్, శివాజీరోడ్డు, విజయవాడ. Cont ✆ 98481 34126

■ కానూరు KCP సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ మెయిన్ గేట్ ఎదురుగా 2 BHK ఫ్లాట్స్ 1225 చ॥అ॥ (ప్లింత్ ఏరియా: 900 కామన్ ఏరియా: 225 కార్ పార్కింగ్ ఏరియా: 100) APRERA అప్రూవ్ ఫ్లాట్స్ కలవు. Contact 63034 13145

■ 33 లక్షలకే 2 BHK (1100 S.ft) ఫ్లాట్స్ గృహ ప్రవేశానికి సిద్ధంగా జనరేటర్, CC కెమెరాలు, ఫుల్లీ ఫర్నిష్‌తో BPS అప్రూవల్‌తో ప్రసాదంపాడులో అమ్మకం. 90% లోన్ ✆ 99491 16242, 96429 13333

■ పటమట NTR సర్కిల్‌కి 11/2kmలో 1200sft గల 2bhk ఫ్లాట్స్ లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో గృహ ప్రవేశానికి సిద్ధముగా ఉన్నవి. 9703266667, 8889692424

■ 2&3 BHK READY TO OCCPY Premium Flats for Sale at Vijaya Meadows, Gannavaram, Very Near to HCL. 9494530066.

■ 4 BHK Fully Loaded Luxury Flats for Sale Gurunanak Colony, Behind Ushodaya, Vijayawada. Cont: 6303751835.

■ New RTC కాలనీ కోనేరు గార్డెన్స్ రోడ్‌లో ప్లాట్ నెం. 60, D.No. 74-12-5-3/11 గ్రూప్‌హౌస్ 2nd ఫ్లోరులో 1100 Sft గల 2 BHK ఫ్లాట్ అమ్మబడును. ఫ్లోరుకు 1 ఫ్లాట్ మాత్రమే. కార్ పార్కింగ్ కలదు. ఫోన్: 74161 73867

HOUSE FOR SALE

■ మధురానగర్ దగ్గరలో జి.వి.ఆర్.నగర్ నందు గ్రూప్ హౌస్ 3 BHK ఫ్లాట్ లిఫ్ట్, కారు పార్కింగ్ సౌకర్యంతో అమ్మకం. సంప్ర॥ ✆ 92463 79777, 70136 34148

■ Vijayawada Ajit Singh Nagar 4 BHK fully Furnished Villa for Sale. Ready to Occupy. Contact : ✆ 99664 88878

■ విజయవాడలో Novotel హోటల్ దగ్గర, నెలకు 1.5 లక్షలు అద్దెలు వచ్చు 311 చ॥గ॥ల G+3 బిల్డింగ్ అన్ని సౌ॥లతో వున్నది అమ్మకం ✆ 98481 29345

■ ఇండిపెండెంట్ హౌస్‌లు ఉయ్యూరు సౌభాగ్యనగర్‌లో గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. కావలసినవారు సంప్ర : 70735 72345, 99083 44976

LAND FOR SALE

■ పెదఅవుటపల్లి గ్రామం, గన్నవరం పిన్నమనేని మెడికల్ కాలేజి ప్రక్కన హైవే ఫేసింగ్ గల ఎకరం వ్యవసాయ భూమి అమ్మకం (రేటు 5 కోట్లు) ✆ 9966228370, 97011 54585

■ ఆగిరిపల్లి దగ్గరలో శోభనాపురం గ్రామంలో ఇళ్ల మధ్య 15 సెంట్లు రో॥న వ్యవసాయభూమి మామిడి మొక్కలతో అమ్మబడును. 1 సెంటు లక్ష రూపాయలు మాత్రమే. సంప్ర. సత్య శ్రీహరి ✆ 73309 34679

■ కృష్ణాజిల్లా, హంసలదీవి గ్రామంలో చేపలు మరియు రొయ్యల చెరువులకు అనుకూలమైన 5 ఎకరాల మాగాణి భూమి అమ్మకమునకు కలదు. సంప్ర: 9959060109, 9701366275

■ NTR జిల్లా తిరువూరు మండలం గానుగపాడు గ్రామం 16 ఎకరాల మగాణి 7 బోర్లు ఖరీఫ్ మరియు రబీ కాంలో పూర్తి నీటి సౌకర్యం తో అమ్మకానికి కలదు. సంప్ర 9866412888, 9642094040

PLOT FOR SALE

■ కంకిపాడు మండలం, ఉప్పులూరు గ్రామంలో ఇండ్ల మధ్యలో 3 సెంట్లు స్థలము తూర్పు ఫేసింగ్‌తో అమ్మకం. సంప్ర॥ ✆ 93465 29209, 99481 68080

■ పెనమలూరు, తాడిగడప మధ్యలో ఇళ్ల ప్రక్కన ఊరు ఆనుకొని ఓపెన్ ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్, 172 గజాల్లో 2 BHK 65 లక్షలు బుకింగ్.లోన్ కలదు ✆ 79977 66164

■ విజయవాడ, కృష్ణలంక, సత్యనారాయణ నగర్, 3వ లైనులో 220 చ॥గ॥ స్థలం తూర్పు ఫేస్ 42 x 48 కొలతలు గల స్థలం అమ్మకానికి కలదు. ✆ 70138 30839

■ విజయవాడ, మాచవరం SRR కాలేజీ దగ్గర ఏలూరు రోడ్డులో 165 చ॥గ॥ పడమర ఫేస్ స్థలం అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సౌకర్యం ✆ 98499 77702

■ విజయవాడ-అవనిగడ్డ బైపాస్ తారురోడ్డు ఆనుకుని రివర్ వ్యూతో మద్దూరులో పామ్ హౌసెస్, అపార్టుమెంట్స్‌కు అనువైన 20 సెంట్లు స్థలములు సెంటు 3 లక్షలకే అమ్మకం ✆ 90003 33366

■ బందరు రోడ్డుకు 1 కి.మీ.లో ఈడుపుగల్లులో చుట్టూ విద్యాసంస్థలు, ఇండ్ల మధ్య సెంటు 4 లక్షలకే అమ్మకము. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చును. సంప్ర॥ ✆ 9490 221 722

■ VJA బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో గన్నవరం, బందరురోడ్డు, కంచికచర్ల శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 11,000/- వరకు. సంప్ర: 99668 71039

■ Plot No. 53 (233.92 Sq.yds), Plot No. 54 (244.61sq.yds) Sai Satyadev Nagar, Neppalli, Vijayawada. Plots belong to Samuel Pidakala ✆ 90146 23737, +44 75858 66231

■ విజయవాడ పెజ్జోనిపేటలో రైల్వే స్టేషన్‌కి దగ్గరలో 266 చ.గ.లు (133 చ.గ. + 133 చ.గ.) ఇంటి స్థలము అమ్మబడును. చ.గ. 45,000/- సంప్ర ✆ 90006 30293

■ 180, 275, 550 Sq.Yards Plots we St/F Ready to Construct around 1 km from Nunna Centre / SBI Nunna. Ph: 8971062957, 7670940371

■ గోసాలలో సెంటు 4,50,000/-, వణుకూరులో 3,00,000/-, వణుకూరులో 20 సెంట్లు 2,50,000/-, గంగూరులో 20 సెంట్లు 2,00,000/- లలో ప్లాట్లు కలవు. ఫోన్ : 93921 20399

■ మల్లవల్లి ఇండస్ట్రియల్ జోన్‌కు ఆనుకొని 30 అడుగుల రోడ్లు, కరెంటు, వాటర్, కాంపౌండ్ వాల్‌తో లోకాస్ట్ ప్లాట్లు కలవు. వల్లూరుపాలెం ఇళ్లకు ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు కలవు. ✆ 88018 03689

■ VJA మధురానగర్ బ్రిడ్జి దగ్గరలో Trendset దగ్గర గడ్డెవారిచేలు 3వ లైన్‌లో ప్లాట్ నం. 14, 186చ.గ. (30X54) E/F 33' రోడ్, నో బ్రోకర్స్ : ఫోన్ : 9618241116

■ Iconic Infra (HYD) విజయవాడ హైవే @ చౌటుప్పల్ RRR దగ్గరలో HMDA లేఔట్ & సాగర్ హైవే ఫేసింగ్ యాదారం DTCP ప్లాట్లు Nr. ఫార్మా సిటీ. ఫోన్ : 9154102338

LEASE

■ గుంటూరు అరండల్‌పేటలో గల ప్రముఖ హోటల్ (లాడ్జి) లీజుకు ఇవ్వబడును. Fully ఫర్నీచర్ గల 30రూమ్స్, 2 ఫంక్షన్ హాల్స్ కలవు. 9493241199

LEASE / SALE

■ కృష్ణలంక నటేషన్ దగ్గర 5184 Sft. G+3 ఫ్లోర్ న్యూ కమర్షియల్ బిల్డింగ్ (each ఫ్లోర్ 1296 S.ft) కార్ పార్కింగ్, లిఫ్ట్‌తో లీజు లేదా అమ్మకమునకు కలదు ✆ 98856 92302

AGRI LAND FOR SALE

■ బాపట్లజిల్లా, కోరిశపాడు (మం.), దైవాలరావూరు గ్రామంలోని యం-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 97047 96098, 99088 62323.

TO-LET

■ To-let Office / Godown 2000 Sft. Ground Floor 2500 S.ft. Ground Floor In Labbipet Vijayawada. Contact : ✆ 98853 68576

■ VJA, సింగ్ నగర్, బేగ్ స్కూల్ దగ్గర, 2 ఫ్లోర్, 2 B/R ఇల్లు అద్దెకు కలదు. ఫోన్ : 9440809644

TO-LET COMMERCIAL

■ కంకిపాడు రైతు బజారు ఎదురుగా నూతనంగా నిర్మించిన బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ 1850 Sft. గల బిల్డింగు ఆఫీసులకు, షాపులకు, బ్యాంకులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98664 72992, 92477 41616

■ 1500 S.ft. Ground Floor, with Car Parking opp. All India Radio, M.G. Road for Offices, Godowns etc. ✆ 77990 44455, 92480 44456

■ 1100 S.ft. Ground Floor, East Facing for Showrooms, Offices, Godowns etc., Opp. PVP outgate, Mogalrajpuram, VJA ✆ 92480 44455 / 56

BUILDING & CONSTRUCTIONS

■ తక్కువ ఖర్చు, పూర్తి క్వాలిటీతో మీ ఇల్లు మరియు ఇతర ఏ కట్టడాలలైన కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టబడును. సంప్ర : PVR Constructions ✆ 77805 69091

బిల్డర్స్ అండ్ డెవలపర్స్

■ కమర్షియల్ బిల్డింగ్స్, ల్యాండ్స్, ఓపెన్ ప్లాట్స్, విల్లాస్, ఫార్మ్‌ల్యాండ్స్, అపార్ట్‌మెంట్స్ కొనాలన్నా, అమ్మాలన్నా & ఇల్లు, అపార్ట్‌మెంట్స్, గ్రూప్ హౌస్ 100% వాస్తుతో మీ బడ్జెట్‌లో కట్టించి ఇవ్వబడును. K.R. ✆ 91107 00589

BUILDING CONSTRUCTION

■ ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి గ్రావెల్, సిమెంట్, ఐరన్, ఇటుక, ఇసుక మెటీరియల్స్ సప్లయి చేయుటకు డీలర్స్ & డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 5సం॥ పాటు కాంట్రాక్ట్. 8500348983

BUILDING NEW TECHNOLOGY

■ మీపాత బిల్డింగ్‌ను కూల్చివేయకుండా, కొత్త టెక్నాలజీతో పరీక్షించి, తక్కువ ఖర్చుతో బలవరచి ఆబిల్డింగ్‌పైన మరోక ఫ్లోర్ వేసుకునేలా చేస్తాము. ✆ 94949 30841, 78933 84137.

SERVICES

BUSINESS OFFER

■ అద్భుత వ్యాపార అవకాశం గ్యాస్, ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్‌చేస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం. ఏరియా వైజ్ ఫ్రాంచైజీలకై సంప్ర: 9100532959

ASTROLOGY

■ శ్రీశ్రీశ్రీ ముగ్గురమ్మల జ్యోతిష్యాలయము: మీకు ఎటువంటి సమస్యలు ఉన్నాక్షణంగా పరిశీలించి పరిష్కారించబడును. ఎటువంటిఆరోగ్య సమస్య ఉన్నా మూలికావైద్యం చేయబడును. ✆ 90005 64569

హస్తసాముద్రికం

■ హస్త సాముద్రికము(హ్యాండ్ రీడింగ్) ప్రశ్నాజాతకము-గృహవాస్తు నాకు సార్థ్యమైనంతవరకు చెప్పగలను. అప్పికట్ల వెంకటేశ్వరరావు సిద్ధాంతి చినరావూరు పార్కు వద్ద, తెనాలి. 9441452404

FURNITURE

■ సిటీ ఫర్నిచర్స్: 6 1/2 బీరువా 6,500/-కే, 6x4 మంచం+పరుపుతో 6000/-కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు 7,500/-కే, 4x2 ఆఫీస్ టేబుల్ 3,500/-కే, 6x3 ఐరన్ రాక్ 1500/-కే, డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్‌తో 2,500/-కే. హోటల్ ఐలాపురం స్ట్రీట్ ఎదురు, తాజ్ మ్యూజిక్స్ ప్రక్కన, రామారావు వీధి, గాంధీనగర్, విజయవాడ. ✆ 99661 09136

FOR SALE

■ హోటల్ అమ్మకం: గోవాలో @ బాగ బీచ్ ప్రైమ్ లొకేషన్, 29 రూమ్స్, బార్ & రెస్టారెంట్ కాన్ఫరెన్స్ రూమ్. రూ. 35 కోట్లు బ్రోకర్స్ కూడా సంప్ర: 9881931111

MARRIAGE SERVICES

■ గీతా & మేరీ మ్యారేజ్ బ్యూరో వారి ద్వారా అన్ని కులముల వారికి 1వ, 2వ వివాహ సంబంధములు చూడబడును. ఫోటో బయోడేటా వాట్సాప్ చేయండి. ✆ 91609 34352, 91103 63788

PEST CONTROL

■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

CHANGE OF NAME

■ I, Mallela Haasa Virajita D/o M.Srinivas Chowdary, 17-156, Ibrahimpatnam, N.T.R, AP. Have changed my name as Mallela Haasa Virajitha, D/o M.Srinivas Chowdary.

WANTED

■ శక్తిమాన్ రోటోవేటర్స్ డీలర్‌కు సేల్స్ / ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సర్వా ఆగ్రోటెక్, నందిగామ & నూజివీడు. ✆ 99897 71188, 99897 71199

■ విజయవాడలోని S.S. ఎంటర్ ప్రైజెస్ నందు పనిచేయుటకు అకౌంటెంట్, అడ్మిన్ డేటా ఎంట్రీ వారు కావలెను. Qly: MBA, B.Tech, Degree. ✆ 70131 57015

■ Wanted Female Tele Callers Vijayawada. Qul: Inter to PG. Cont: ✆ 94925 12949, 94908 55959

■ Maths, Science, Computer, Teachers & Co-Ordinators for Well Reputed Vijayawada One Town School. Sal. 15,000. ✆ 9849578303

■ Wanted Engineers & Computer Graduates for Reputed Company in Vijayawada. ✆ 6300559029. Send resume to hydsalesak1@gmail.com

■ విజయవాడ కానూరులో గల అకాడమీకి లేడీ టెలీకాలర్స్ కావలెను. హాస్టల్ వసతి కలదు. జీతం: 10,000/- + ఇన్సెంటివ్స్. ✆ 90308 24347, 81068 64347

■ షాపులో పనిచేయుటకు లేడీ స్టాఫ్ కావలెను & అనుభవం ఉన్న లేడీ DTP ఆపరేటర్స్ కావలెను. సంప్రదించండి ✆ 9948 234 934, 9494 183 434

■ Jhaneswara Pvt Ltd hiring Pocklane - & JCB-operators 20no. Hywa/Tipper Drivers 10no. With Heavy Duty License & Health Certificate. ✆ 9440931559, 9948561615.

■ VJA, పటమట హాస్పిటల్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్, ఫార్మసిస్ట్, టెలీకాలర్స్ మరియు ఆఫీస్ బాయ్స్ కావలెను ✆ 95502 11483

■ Primary Teachers వెంటనే కావలెను. Wife & Husband అయితే Accomodation ఇవ్వబడును. రాయల్ బ్రిలియంట్స్, IBM ✆ 99858 88023, 80082 52295

■ ముస్లిం యువతులు 25 సం॥లలోపు ఇంటర్ / డిగ్రీ పాసైన ట్రైనర్స్‌గా లహరి సెంటర్ నందు కావలెను. సుబ్బయ్య గారి హోటల్ ప్రక్కన, గవర్నరుపేట. ఫోన్ : 72070 99899, ఇంటర్వ్యూ : 17-4-2023 ఉ॥ 8 నుండి ఉ.10 గం॥ల వరకు

■ ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థకు P/F టైమ్ (M/F) అడ్వైజర్స్‌గా చేయుటకు రిటైర్డ్, టీచర్స్, గృహిణులు, వ్యాపారస్తులు, బ్యాంకర్స్‌కు అవకాశం.ఆదాయం : 15 K - 50 K ✆ 95335 04858

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, రోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ. 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44848.

■ వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌ను వారి ఇంటివద్దే ఉంటూ వారి అన్నివిషయాలను చూసుకొనుటకు ఆయాలు, బేబీ టేకర్స్, నర్సులు M/F కావలెను. జీతం :15-25K, VJA ✆ 94942 25282, 72070 72559

■ విజయవాడ మట్టుగుంటలో ఉన్న స్కూల్‌కు అన్ని సబ్జెక్టులు బోధించుటకు లేడీ టీచర్లు & ఆయాలు కావలెను. అర్హత: ఇంటర్, డిగ్రీ, B.Ed.,ఆపైన. ✆ 94921 95945, 8374423963

■ Join as LIC Agent earn Rs. 15,000 PM + Stipend P/Full Time. Vehicle & Housing Loan. Qulf : SSC to B.Tech, Age 21 above. ✆ 98858 23566

■ సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ సూపర్‌వైజర్‌లు, హౌస్ కీపింగ్ మరియు ఇతర సిబ్బంది కావాలి ✆ 97019 50066, 94419 50066

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ స్త్రీ/పు క్లర్క్స్, టెలీకాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఏజెంట్స్, బ్యాంక్‌లు చేయువారు కావలెను. రోహిణి మ్యారేజి లైన్స్, VJA-3. ✆ 90006 11344, W - 94904 16355

■ వంట మనిషి, క్వాలిఫైడ్ సూపర్‌వైజర్, అటెండర్ Male/Female 24 గం.లేదా 12 గం. డ్యూటీ విజయవాడలో చేయుటకు కావలెను. సంప్ర: ✆ 96664 04069, 91776 31369

■ విజయవాడ, లెనిన్‌సెంటర్‌లో సాంగ్ డౌన్‌లోడ్ చేయుటకు యువకులు కావలెను. ✆ 9985296525

■ డెంటల్ క్లినిక్, Near PVP Mall, జమ్మిచెట్టు నందు 18-35 సం.ల లేడీ చైర్‌సైడ్ అసిస్టెంట్ (Exp) కావలెను. జీ. 8-12 వేలు, Q: డిగ్రీ, ఇంగ్లీష్ రాయడం, మాట్లాడటం రావలెను. ✆ 6317 331 768

■ Qualified & English Fluence Teachers for all Subjects both Primary & Higher. Spoken English, Drawing & PET. S.T.R. E.M. High School, VJA-1 ✆ 92926 59508

■ Wanted - for Leading Share Broking Company. Experienced Relationship Managers (M/F). Degree; Age : 25-35 yrs, Salary 25K-45K ✆ 83094 16652

■ మా రియల్ ఎస్టేట్ సంస్థకు AP & TS లో అన్ని జిల్లాల్లో ఏరియాల వారీగా మార్కెటింగ్ ఏజెంట్లు M/F కావలెను. కమీషన్+శాలరీ.సంప్ర ✆ 93926 02024

■ Wanted Telecallers, Salary : 9K to 15K, Qualification : Any Degree, Area : Guntur, Vijayawada ✆ 70935 27220

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్స్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను(M/F). ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి: 90328 09241

■ లేడి టెలీకాలర్స్: అర్హత డిగ్రీ, చక్కని ఆకారము కలిగి భాషనందు స్పష్టత కలిగిన న్యూస్ రీడర్ (లేడి) కావలెను. ఆసక్తి గలవారు ✆ 63041 63553

■ Viswasanthi EM High School, Bhattiprolu, Bapatla(Dt) 522256, A.P Wanted Qualified & Experienced faculty 1.for 6th & 10th classes (English, Maths, P.S, N.S) 2.IIT(Maths, P.S, N.S) 3.Experienced Principal Salary between 20,000 & 30,000 Contact to attend the demo & interview. 9490847464, 9121959402, 9490847456. Send Resume to vsemschool@gmail.com

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 95736 33520, 90596 33520

■ విజయవాడలో ప్రముఖ కంపెనీలో M/F కావలెను. Tele/Marketing / Field / Agents. Qul: 10th & above, Sal: 10,000 + INC, Age: 18-35, Part/Full. ✆ 9494 770 905.

■ ప్రముఖ బ్రాడ్ బ్యాండ్ (DVPC) సంస్థకు విజయవాడ, గుంటూరు, తెనాలిలలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నికల్, ఫైబర్ అసిస్టెంట్స్ కావలెను. Q: 10+2 ఆపైన ✆ 8099648338.

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి ఎర్రచందనం మార్కెటింగ్‌కి M/F ఏజెంట్స్ కమీషన్ బేసిస్‌పై కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు, LIC ఏజెంట్స్ మొ॥ ఆసక్తి కలవారు సంప్ర : ✆ 96763 58196

■ నాగాయలంక నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత: 10th పాస్, అనుభవం గల వారికి ప్రాధాన్యత PF, ESI లు కలవు. ✆ : 85004 98115, 94401 26272

■ 100 లీలాండ్ మరియు టాటా వెహికల్స్ మెయింటెన్ చేయుటకు 10 సం॥ అనుభవం గల మేనేజర్ మరియు మెకానిక్ కావలెను. మంచి జీతం+వసతి. సెల్: 9704894555.

■ విజయవాడలో పనిచేయుటకు సెక్యూరిటీ కంపెనీలో పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. జీతం: 20,000/- + పెట్రోలు ఇవ్వబడును. 9502064738

■ ప్రముఖ బ్యాంకు కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు సొంత వాహనం కలిగిన యువకులు కావలెను. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. సెల్ : 9885596666, 9949565783

■ (MS) ఆఫీస్‌లో అనుభవం కలిగిన (ఫిమేల్) టెలికాలర్స్ కావలెను. ICICI, IDFC, KOTAK BANK's కలెక్షన్ ఏజెన్సీలో పని చేయుటకు జీతం:15000& ఇన్సెంటివ్. సెల్ : 9885596666

■ కానూరు, తాడిగడప సమీపంలో సెక్యూరిటీ గార్డ్స్ గా పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం॥ డ్యూటీ, 14,000/- 9502064738

■ విజయవాడలోని ప్రముఖ కామర్స్ విద్యాసంస్థ శ్రీ మేధా కాలేజీ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు మరియు రిసెప్షనిస్టులు కావలెను. Only Female 8886062691

■ కరీంనగర్ జిల్లా వేములవాడలో చిన్న మామిడి తోటకు భార్య భర్తలు కావలెను. 2.3 ఆవుల పోషణ చూడాలి. పిల్లలకు స్కూల్ విద్య ఉచితం, ఉచిత వసతి. సెల్: 9246932088

■ ప్రముఖ ఆఫీస్ నందు టెలికాలర్స్ & మార్కెటింగ్ పర్సన్ M/F కావలెను. శాలరీ బేసిక్ విజయవాడ లోకల్. సంప్ర: 9866419838.

■ VIP's ఇంట్లో పేషెంట్లని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th- డిగ్రీ, 10-30వేలు జీతం, భో+రూం ఫ్రీ. Hyd. 7995580999

■ డేటా ఎంట్రీ ఆపరేటర్ అర్జెంట్‌గా కావలెను. అర్హత ఇంటర్/డిగ్రీ, జీతం: అనుభవము బట్టి. స్థానం: కృష్ణా జిల్లా; ఫోన్ : 7981115308, 8121795342, 9493969716, 7093495910.

■ పరిశ్వత్ల హోంకేర్ నందు వృద్ధులకు, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ. 16K-18K, విజయవాడ ఫోన్ : 9640528899, 9640648899

■ Wanted Vice Principal, Computer Operator, Marketing incharges, Marketing Team leaders, Female Tele Callers. Salary: 10,000/- to 20,000/- Qualification: Any Degree, Job Location: Vijayawada. Contact: 89784 80388, 89781 80832



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశేషంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ దినపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.